హరహర మహాదేవ

కార్తీక మాసం తొలి సోమవారం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని శైవ క్షేత్రాలన్నీ శివనామస్మరణతో మార్మోగాయి.శివయ్య దర్శనం కోసం వేకువ జాము నుంచే ఆల యాల వద్ద భక్తులు బారులు తీరారు.అర్చకులు భక్తులతో శివలింగాలకు పంచామృతాభిషే కాలు, ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ ఆవరణలోని నంది విగ్రహాలు, తులసి కోటలు, ధ్వజస్తంభాల వద్ద మహిళలు దీపారాధన చేశారు. ఎస్.కోటలోని పుణ్యగిరి ఉమాకోటిలింగేశ్వర ఆలయం వద్ద భక్తులు పుణ్యస్నానాలు చేసి స్వామిని దర్శించుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



గజపతినగరం: గజపతినగరం శివాలయంలో దర్శనం కోసం క్యూలో ఉన్న భక్తులు



గుర్ల: గుర్లలోని ఉమాసహిత కోటేశ్వరస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు



గుర్ల: గుర్లలోని ఉమాసహిత కోటేశ్వరస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు



కొత్తవలస: పాతసుంకరపాలెంలో పూజలు నిర్వహిస్తున్న మహిళలు, స్వాములు



చీపురుపల్లి రూరల్: వంగపల్లిపేట ఉమా మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో పూజలు



శృంగవరపుకోట: పుణ్యగిరి ఆలయంలో భక్తుల రద్దీ



శృంగవరపుకోట: భర్తాపురంలో బ్రహ్మకుమారీలు ఏర్పాటు చేసిన శివలింగం



గజపతినగరం: గజపతినగరం శివాలయంలో అభిషేకాలు చేస్తున్న అర్చకులు



గంట్యాడ: పెదవేమలిలో పూజలు చేస్తున్న భక్తులు



కొత్తవలస: మంగళపాలెంలో పూజలు చేస్తున్న భక్తులు



గజపతినగరం: మరుపల్లి శివాలయంలో పూజలు చేస్తున్న అర్చకుడు



.చీపురుపల్లి రూరల్: చీపురుపల్లిలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయం వద్ద క్యూలో ఉన్న భక్తులు



గజపతినగరం: మరుపల్లి శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



కొత్తవలస: దెందేరు శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



లక్కవరపుకోట: లింగంపేట శివాలయం వద్ద పూజలు చేస్తున్న మహిళలు

క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం



ట్రస్టు సభ్యులకు నగదు అందజేస్తున్న దాత రమణ

చీపురుపల్లిరూరల్: చీపురుపల్లి కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ సమీపంలో అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి గరివిడి మండలం, కుమరాం పంచాయతీకి చెందిన ముల్లు రమణ రూ.1,00,116 విరాళం ఇచ్చారు. నగదును చీపురుపల్లి పట్టణంలో ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులకు సోమవారం నగదు అందజేశారు. ట్రస్టు బోర్డు సభ్యులు అప్పికొండ ఆదిబాబు, ఎస్.వి.జి. శ్రీనివాసరావు, గంట్యాడ విష్ణుమూర్తి, ఇప్పిలి తిరుమల, ముల్లు పైడిరాజు, దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు

దత్తిరాజేరు: షికారుగంజి మోడల్ స్కూల్ నుంచి అయిదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్–19 ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ లక్ష్మి సోమవారం తెలిపారు. ఇటీవల విజయనగరంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో బాలుర విభాగంలో రోహన్, బాలికల విభాగంలో అశ్విని, కావ్య,రామలక్ష్మి, మోహిని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దీంతో వీరు రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టులో స్థానం సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేష్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలి



జీడి మామిడి రైతులతో కలిసి మాట్లాడుతున్న లోక్‌సత్తా జిల్లా కార్యదర్శి ప్రసాద్

శృంగవరపుకోట: అప్పుల ఊబిలో ఉన్న రైతులపై భారం మోపేలా ప్రభుత్వం వ్యవహరిస్తూ, ఇప్పుడు పంటల బీమా పథకానికి ప్రీమియం మొత్తం రైతులే చెల్లించాలని చెప్పడం అన్యాయం అని లోక్‌సత్తా పార్టీ జిల్లా కార్యదర్శి కాండ్రేగుల ప్రసాద్ అన్నారు. బొడ్డవర గ్రామంలో జీడి మామిడి రైతులతో కలిసి సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జీడిమామిడి పంట బీమా కోసం రైతులు ఎకరానికి రూ.1,500 చెల్లించాలని ప్రభుత్వం చెప్పడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. గత ప్రభుత్వం రైతులను ఆదుకునేలా అన్ని పంటలకూ ఉచిత బీమా సౌకర్యం వర్తింపచేస్తే.. ఇప్పుడు ఎకరానికి రూ.1,500 చెల్లించాలని నిబంధన పెట్టడం, అధికారులు అందుకు వంతపాడడం సరికాదన్నారు.రైతుల ఇబ్బందులను, వాస్తవ పరిస్థితులను అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. జీడి మామిడి రైతులను ఆదుకునేలా ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని డిమాండ్ చేశారు.

స్పందించిన విద్యుత్ శాఖ



సంభానికి అల్లుకున్న పాదలను తొలగిస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది

వేపాడ: వల్లంపూడి గ్రామంలోని విద్యుత్ స్తంభాలకు పాదలు అల్లుకోవడంతో తలెత్తుతున్న సమస్యలపై 'పాదలు కాదు..విద్యుత్ స్తంభాలు' శీర్షికన సాక్షిలో సోమవారం ప్రచురితమైన వార్తకు విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. వల్లంపూడి గ్రామసమీపంలో ఎర్ర చెరువు గట్టుపై, బీసీ కాలనీ సమీపంలోని పైడితల్లి అమ్మవారి ఆలయం వద్ద స్తంభాలకు అల్లుకున్న పాదలను విద్యుత్ శాఖ సిబ్బంది తొలగించారు.

పెట్టుబడి సాయం ఏది...?

శృంగవరపుకోట: రైతులకు ఏటా పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పథకం పేరిట రూ.20,000 అందిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న ఎన్డీయే కూటమి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సంగతి మరిచిపోయిందని ఏపీ రైతు సంఘం జిల్లా సమితి ప్రధాన కార్యదర్శి డేగల అప్పలరాజు మండిపడ్డారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద రైతులు సోమవారం ధర్నా చేశారు. ఈసందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చి ఆరునెలలు కావస్తున్నా ఒక్క రైతుకూ పెట్టుబడి సాయం అందించలేదని మండిపడ్డారు.జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలని, పోలవరం ఎడమ కాలువ డిజైన్‌ను మార్చి రైతులు నష్టపోకుండా చూడాలని, తాటిపూడి, రైవాడ రిజర్వాయర్ల నీటిని నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి తాగు, సాగునీరుగా అందివ్వాలని డిమాండ్ చేశారు. సమితి సభ్యులు కె.సూర్యం, మోపాడ రమణ, ఎస్.శ్రీను, బుగత కృష్ణ పాల్గొన్నారు.

పంట బీమా పథకంపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న హెచ్‌ఓ అనిత

శృంగవరపుకోట: వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానవన శాఖాధికారి(హెచ్‌ఓ) అనిత రైతులకు సూచించారు. ముషిడిపల్లి గ్రామంలో రైతులకు పంటల బీమా పథకంపై సోమవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ ఆధారిత పంటల బీమా పథకంలో భాగంగా జిల్లాలో జీడిపంటకు ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించిందని చెప్పారు. రైతులు ఎకరానికి రూ.1,500 చొప్పున ప్రీమియం చెల్లించాలన్నారు. బీమా చేయించుకోవాలనుకునే రైతులు భూముల వన్‌బీ, ఆధార్, బ్యాంక్ ఖాతా, రైతు సేవాకేంద్రం జారీ చేసే పంట సాగుపత్రాలను తీసుకుని ఆన్‌లైన్‌లో ఈనెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

నేడు కంచమ్మతల్లి జాతర

- ఏటా నాగుల చవితి రోజున జాతర
- ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ కమిటీ



పెదకంచమ్మతల్లి, చినకంచమ్మతల్లి అమ్మవార్లు

మెరకముడిదాం: మండలంలోని కొండలావేరు గ్రామంలో బోడికొండపై కంచమ్మ తల్లి జాతరను మంగళవారం వైభవంగా నిర్వహించనున్నారు. జాతరకు సంబంధించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు. 388 ఏళ్లుగా ఇక్కడ పెద కంచమ్మ, చిన కంచమ్మ అమ్మవార్ల జాతరను నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. గతంలో బోడికొండపై అమ్మవార్ల ఆలయానికి వెళ్లేందుకు సరైన రోడ్డు సదుపాయం లేక భక్తులు అవస్థలు పడేవారు. సమస్యను డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి వారు స్పందించి ఆలయ అభివృద్ధికి తమవంతు కృషి చేశారు. ఆలయ ప్రాంగ ణంలో భక్తుల సౌకర్యార్థం రేకుల షెడ్ నిర్మించడంతో పాటు బోరు ఏర్పాటు చేసి తాగునీటి ట్యాంకు నిర్మించారు. అలాగే గొల్లలమ ద్రివలస నుంచి, కొండలావేరు నుంచి అమ్మవార్ల ఆలయం ఉన్న బోడికొండ వరకు తారు రోడ్లు నిర్మించారు. ఇప్పుడు భక్తులు తమ వాహనాలతో నేరుగా బోడికొండవరకూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెళ్లవచ్చు. ఆలయానికి చీపురుపల్లి నుంచి వెదుళ్లవలస, కొండదాడి మీదుగా చేరుకోవచ్చు. అలాగే మెరకముడిదాం నుంచి సోమలింగాపురం, గొల్లలమద్రివలస మీదుగా చేరుకోవచ్చు.

ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకుందాం

- మాజీ ఎమ్మెల్యే అప్పలనరసయ్య, మాజీ ఎంపీ బెల్లాన



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అప్పలనరసయ్య, వేదికపై మాజీ ఎంపీ బెల్లాన

బొండపల్లి: విజయనగరం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో పార్టీ నిర్దేశించిన అభ్యర్థిని గెలిపించుకునేందుకు అంతా కలిసి పనిచేయాలని గజపతినగరం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. గజపతినగరం నియో జకవర్గంలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీ సభ్యులతో గొట్లాం గ్రామంలో ని సత్యఫంక్షన్ హాల్‌లో సోమవారం సాయంత్రం సమావేశమ య్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ నుంచి ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అంతా పార్టీ నిర్ణయించిన ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. అధికార పార్టీ ప్రలోభాలకు లొంగవద్దన్నారు.

ప్రభుత్వంపై వ్యతిరేకత

కూటమి ప్రభుత్వం పాలన ఆరునెలలు గడవక ముందే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని మాజీ ఎమ్మెల్యే అప్పలనరసయ్య అన్నారు. నియో జకవర్గంలోని రోడ్ల గురించి మాట్లాడే అర్హత టీడీపీ నాయకులకు కానీ, మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు లేదన్నారు. జిల్లా మొత్తం రోడ్ల మరమ్మ తులకు రూ.10 కోట్లు విడుదల చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని, సొంత మండలంలోని బుడతనాపల్లి రోడ్డు మరమ్మతులకు మాత్రం దిక్కు లేదని ఎద్దేవా చేశారు. వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కో సచివాలయం పరిధిలోనే రూ.10 కోట్ల వరకు అభివృద్ధి, సంక్షేమానికి ఖర్చు చేశామని చెప్పారు. నియోజకవర్గంలో అధికారులు పని చేసేందుకు భయపడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అసలు మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌నా లేక ఆయన తండ్రినా తెలియని అయోమయంలో అధికారులతో పాటు ఆపార్టీ నాయకులు ఉన్నారన్నారు. బొండపల్లి,గజపతినగరం,గంట్యాడ, దత్తిరాజేరు ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఆయా మండలాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు చల్లా చలంనాయుడు, బెల్లాన జ్ఞానదీపిక, పీరుబండి హైమావతి, గేదేల సింహాద్రి అప్పలనాయుడు, రాపాక సూర్యప్రకాశరావు,వర్రి నర్సింహమూర్తి, గార తవుడు, రౌతు రాజేశ్వరి, బొద్దల చిన్నంనాయుడు, బూడి వెంకటరావు, రాపాక కృష్ణార్జున, వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు పీరుబండి జైహింద్ కుమార్, రాష్ట్ర నాయకులు బి.వి.ప్రభూజీరాజు, ఎం.నారాయణమూర్తిరాజు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల ఆధ్వర్యంలోనే పనులు చేయాలి



ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సురేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్‌లు, నాయకులు

చీపురుపల్లిరూరల్: పంచాయతీల్లో అభివృద్ధి పనులు సర్పంచ్‌ల ఆధ్వర్యంలోనే చేపట్టాలని చీపురుపల్లి మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు డిమాండ్ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సురేష్‌కు సోమవారం విన తిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో చేసే అభివృద్ధి పనులకు పంచాయతీల ఆమోదం తప్పనిసరని అన్నారు. నిబంధనలు పక్కన పెట్టి వెండర్ల పేరిట టీడీపీ నాయకులతో పనులు చేయిం చడం సరికాదన్నారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం పనులు జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం,వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు, మీసాల వరహాలనాయుడు, కరిమజ్జి శ్రీనివాసరావు, రఘుమండ త్రినాథ్, గొర్లె శ్రీరాములనాయుడు, జమ్ము సావిత్రి, అధికారుల శ్రీనివాసరావు, మీసాల వెంకటరమణ,చింతాడ లక్ష్మణ, కోరాడ పృథ్వీ, సూర పోలరాజు తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులను పట్టించుకోండి

- రౌండ్‌టేబుల్ సమావేశంలో నేతల డిమాండ్

శృంగవరపుకోట: ప్రభుత్వం పాడిరైతులను ఆదుకోవాలని, వారి జీవన ప్రమాణాలు పెంచే యోచన చేయాలని పలు కార్మిక, కర్షక సంఘాలు, రాజకీయ పార్టీల నేతలు డిమాండ్ చేశారు. స్థానిక సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపంలో ఏపీ పాడిరైతుల సంఘ ఆధ్వ ర్యంలో లోకవరపు నారాయణ అధ్యక్షతన సోమవారం రౌండ్ టేబుల్ సమా వేశం నిర్వహించారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మర్రాపు సూర్యనారాయణ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర నుంచి 3,50,000 మంది పాడి రైతులు విశాఖ డెయిరీకి పాలుపోస్తున్నారని, వారి కష్టంతో ఎదిగిన డెయిరీ సహకార రంగం నుంచి కంపెనీల చట్టంలోకి మారి, ఆస్తులను అన్యాక్రాంతం చేస్తోందన్నారు. నష్టాలపేరుతో పాల ధర తగ్గించి రైతులకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. లీటర్‌కి రూ.2.60 నుంచి రూ.4 వరకూ తగ్గించారని, రైతుకు చెల్లించే ధరకు, డెయిరీ వినియోగదారుడికి విక్రయించే ధరకు వత్యాసం రూ.20 ఉందన్నారు. పాలధరను వెంటనే పెంచాలని, డెయిరీ లాభాల నుంచి ప్రతీ నాలుగు నెలలకొకసారి బోనస్ ఇవ్వాలని, డెయిరీ ఆస్తులను వెనక్కి తేవాలని కోరారు. ఆవుపాలకు లీటర్‌కి రూ.50, గేదెపాలకు రూ.80 చెల్లించాలని, దానా ఖర్చులో 75శాతం రాయితీ ఇవ్వాలని, బీమా ప్రీమియం కంపెనీలు భరించా లంటూ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గొంపా కృష్ణమూర్తి పెట్టిన తీర్మానాన్ని అంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. రైతుసంఘ రాష్ట్ర అధ్యక్షుడు బి.రాంబాబు, వివిధ సంఘాలు, పార్టీల నాయకులు బండారు పెదబాబు, చల్లా జగన్, మద్దిల రమణ, గాడి అప్పారావు, పదాల మణిబాబు, సుబ్రహ్మణ్యం, గోవిందరావు ఒబ్బిన సన్యాసినాయు డు, సీహెచ్.వెంకటరావు, పి.కోటేశ్వరరావు, జె.గౌరీష్, సీహెచ్.ముత్యాలు, సీహెచ్.కుమారి, నీరజ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ

సేవే లక్ష్యం



పీఎంశ్రీ పథకంలో భాగంగా ఎస్.కోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం జి.జగదీశ్వరరావు, స్కౌట్ మాస్టర్ వి.మల్లేశ్వరరావు నేతృత్వంలో సోమవారం స్కౌట్ యూనిట్ ప్రారంభించారు. 32మంది విద్యార్థులతో ఏర్పాటు చేసిన స్కౌట్ యూనిట్‌కు భగత్‌సింగ్ పేరు పెట్టారు. సేవే లక్ష్యం, పరమావధిగా స్కౌట్ యూనిట్ పని చేస్తుందని హెచ్‌ఎం, స్కౌట్ మాస్టర్ చెప్పారు.

– శృంగవరపుకోట

పవర్ లిఫ్టింగ్‌లో సత్తా



జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజాం జీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆది వారం నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గరివిడి రాయల్ జిమ్‌లో సాధన చేస్తున్న యువత వివిధ విభాగాల్లో సత్తా చాటారని జిమ్ కోచ్‌లు దుర్గాప్రసాద్, శ్వేత సోమవారం తెలిపారు. హర్షవర్ధన్, ప్రశాంత్, భువన్, అఖిల్,సుబ్రహ్మణ్యం స్వర్ణపతకాలు, జశ్వంత్, ప్రమోద్‌కుమార్ రజిత పతకాలు, యశ్వంత్ రాజ్ కాంస్య పతకం సాధించారు.

– చీపురుపల్లిరూరల్(గరివిడి)

గణిత మేధావి శకుంతలాదేవి జయంతి



గణిత మేధావి శకుంతలాదేవి జయంతిని సోంపురం ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం బి.పి.ఎ. రాజు, ఉపాధ్యాయులు శకుంతలాదేవి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ శకుంతలాదేవి మానవ కంప్యూటర్ అని, కంప్యూటర్ కన్నా వేగంగా గణన చేయగలరని అన్నారు. అనంతరం విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

– వేపాడ